మన్నెగూడెంలో ఆర్ఐలకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

భూసేకరణను నిలిపివేయండి

- రైతుల ఏకగ్రీవ తీర్మానం
- మన్నెగూడెంలో గ్రామసభ బహిష్కరణ

మేడిపల్లి, డిసెంబర్4: కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నుంచి కుడి కాలువ నిర్మాణం కోసం భూసేకరణను నిలుపుదల చేయాలని భీమారం మండలం మన్నెగూడెం గ్రామ రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మన్నెగూడెంలో బుధవారం కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు నుంచి కుడి కాలువ నిర్మాణం కోసం భూసేకరణ నిమిత్తం ఆర్ఐలు రాజారాం, కిరణ్‌కుమార్ గ్రామసభ నిర్వహించగా, బాధిత రైతులు బహిష్కరించారు. భూసేకరణ నిలుపుదల చేసి, ప్రాథమిక నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని బాధిత రైతులు, గౌడ సంఘ సభ్యులు ఆర్ఐలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద కాలువ పునర్జీవ పథకం కింద ఎత్తిపోతల ద్వారా చెరువులను నింపుతామని గతంలో మాజీ సర్పంచ్ కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డితో మాట్లాడారన్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి వరదకాలువ ఎత్తిపోతల ద్వారా చెరువులను నింపి, సస్యశ్యామలం చేయాలని సర్వే చేయించారన్నారు. కుడి కాలువ భూ సేరకరణ నిలుపుదల చేసి, గత ప్రభుత్వం వరదకాలువ పునర్జీవ పథకం ద్వారా చేసిన సర్వే ప్రకారం చెరువులను నింపాలన్నారు. భూ సేకరణలో చిన్న, సన్నకారు రైతులు భూ ములు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, నాయకులు పెడిమల్ల గంగాధర్, కొండ కిషన్, కటుకం నరహరి, తిప్పిరెడ్డి రాజరెడ్డి, సుదవేని రాజన్న, సుదవేని రవి, బొడ్డు బక్కన్న ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- అప్పటివరకు పోరాటం ఆగదు
- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి

ధర్మపురి, నవంబర్ 4: విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వం పై పోరాటం ఆగదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి ఈశ్వర్ ఆదేశాల మేరకు గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ధర్మపురిలో పలు హాస్టళ్లను విద్యార్థి నాయకులు సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాదాపు ఆరు నెలల నుంచి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు చెల్లించడంలేదని, కొన్ని హాస్టళ్లలో నీటి సౌకర్యం కూడా సరిగాలేదన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను కలువడానికి కూడా పిల్లలను నిర్బంధంలో ఉంచి మాట్లాడిస్తున్నారని వాపోయారు. కేసీఆర్ పాలనలో ఆదర్శంగా నిలిచిన గురుకులాల వ్యవస్థ నేడు కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడ బీఆర్ఎస్‌వీ గురుకులాల బాట జిల్లా ఇన్‌చార్జి జక్కుల వెంకటేశ్, జిల్లా అధ్యక్షుడు రామడుగు రాజేశ్, నాయకులు ఆజాం, రిషిరెడ్డి, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: చిత్రవేణిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న నేతలు

ధర్మపురి: బీసీ హాస్టల్‌లో వార్డెన్‌తో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

బీఆర్ఎస్, బీఆర్ఎస్‌వీ నేతల గురుకులబాట

సారంగాపూర్, డిసెంబర్ 4: గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బీర్‌పూర్ మండలంలోని మంగెళ, చిత్రవేణిగూడెం గ్రామాల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను బుధవారం బీఆర్ఎస్, బీఆర్ఎస్‌వీ నాయకులు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు, వంటశాల, సరుకులు, క్లాస్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు. మంగెళ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను ఐపీఎస్ మాజీ అధికారి, గురుకులాల మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు నాయకులు ఫోన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ ఫోన్‌లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఒకసారి తమ పాఠశాలను సందర్శించాలని విద్యార్థులు కోరగా, తప్పకుండా వస్తానని ప్రవీణ్‌కుమార్‌ను వారికి హామీఇచ్చారు. మంగెళ పాఠశాలలో వసతి సమస్యలు, చిత్రవేణిగూడెంలో మరుగుదొడ్ల సమస్యలు ఉన్నాయని విద్యార్థులు వివరించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు భరోసానిచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్‌వీ గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి జక్కుల వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు రాజేశం, నాయకులు గురునాథం మల్లేశం, పొలాస వినోద్, రాస శంకర్, నారపాక సతీశ్, వినోద్, రాజేశ్, లింగయ్య ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

పెండింగ్ బిల్లులు చెల్లించండి

- కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తల నిరసన

జగిత్యాల, డిసెంబర్ 4: రెండేళ్ల క్రితం లెప్రసీ, పల్స్‌పోలియో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తలు నిరసన చేపట్టారు. కలెక్టరేట్‌లోకి వారిని వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోగా, వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన మాట్లాడుతూ, బకాయిలు చెల్లించకుండా మళ్లీ సర్వేలు చేయమనడం సరికాదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేయాలన్నారు. అనంతరం డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఆశ కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య, పద్మ, స్వప్న రజిత, స్వప్న, విజయ, జమున, రూప, యశోద, లక్ష్మి, అనూష, జ్యోతి, సుశీల, భాగ్య, భాగ్యలక్ష్మి, సుగుణ తదితరులు ఉన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం: ఎమ్మెల్యే

కల్వర్టు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, డిసెంబర్ 4: ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. నాచుపల్లి అనుబంధ గ్రామం రామరావుపేటలో ఎఫ్‌డీఆర్ నిధులు ₹47లక్షలతో స్లాబ్ కల్వర్టు, బోల్లెన్‌చెరువులో ఈజీఎస్ నిధులు ₹20లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, ఎంపీడీవో స్వరూప, పంచాయతీరాజ్ ఈఈ రెహ్మాన్, డీఈ చంద్రశేఖర్, ఏఈ చంద్రశేఖర్, ఎంపీవో సలీమ్, నాయకులు తదితరులు ఉన్నారు.

మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కొడిమ్యాల, డిసెంబర్4: ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా మాదిగ సామాజికవర్గం నాయకులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీను(జగన్) పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆయాగ్రామాల మాదిగ సామాజికవర్గం నాయకులతో సమావేశమై, మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కొడిమ్యాల మాజీ ఎంపీటీసీ సురుగు శ్రీనివాస్, నాయకులు పర్లపల్లి ప్రసాద్, ఎలగుర్తి రవీందర్, దుమాల నర్సయ్య, నేరెళ్ల మహేశ్, పర్లపల్లి ప్రభుదాస్, డీ నారాయణ, రోడ్డ శరత్ ,కొలపూరం రమేశ్, తదితరులు ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

కొడిమ్యాల, డిసెంబర్ 4: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. హోమం, పంచామృతాభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇక్కడ జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు, ఆలయ పూజారి నాగరాజు, రమేశ్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

లోడింగ్ చేస్తున్న ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

వెల్గటూర్, డిసెంబర్ 4: కిషన్‌రావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ఆర్ శేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సంద్భరంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో ఏర్పాటు చేసిన 14 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4,884.68 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. అలాగే ఎండపల్లి మండలంలో ఏడు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4,159 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని అధికారులు చెప్పారు.

అంజన్న సన్నిధిలో ఇంటెలిజెన్స్ ఎస్పీ

అంజన్న ఆలయంలో ఇంటెలిజెన్స్ ఎస్పీ శిలిష

మల్యాల, డిసెంబర్ 4: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని బుధవారం ఇంటెలిజెన్స్ ఎస్పీ శిరీష దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా, ఆలయ ప్రాకార మండపంలో అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఇక్కడ పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఇన్స్పెక్టర్లు రాజేందర్‌రెడ్డి, చెక్కిళ్ల అశోక్, ఏఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

వైభవంగా సుదర్శన హోమం

ధర్మపురి, డిసెంబర్4: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుదర్శన హోమాన్ని వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానంలో ఈ నెల 9వరకు స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నాయకుడు దినేశ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నారులకు అన్నప్రాసన

రాయికల్, డిసెంబర్4: పట్టణంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ సీడీపీవో మమత పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, కౌన్సిలర్లు వల్ల కొండ మహేశ్, తురగ శ్రీధర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ ఉప్పుల రమాదేవి, తదితరులు ఉన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు

మెట్‌పల్లి, డిసెంబర్ 4: పౌర్ణమి సందర్భంగా ఈ నెల 15న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తుల కోసం మెట్‌పల్లి ఆర్టీసీ డిపో నుంచి సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ దేవరాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బస్సు ఈ నెల 13న మధ్యాహ్నం 2గంటలకు మెట్‌పల్లి బస్‌స్టేషన్ నుంచి బయలుదేరి మార్గమధ్యలో కాణిపాకం, వరసిద్ధి వినాయక, వెల్లూర్ గోల్డెన్ టెంపు సందర్శనం అనంతరం 14న సాయంత్రం అరుణాచలం చేరుకుంటుందన్నారు. 15న అరుణాచల-గిరిప్రదక్షిణ అనంతరం, అదే రోజు సాయంత్రం 4గంటలకు అరుణాచలం నుంచి బయలుదేరి 16న ఉదయం జోగులాంబ అమ్మవారి దర్శనం, తర్వాత అదే రోజు సాయంత్రం మెట్‌పల్లికి చేరుకుంటుందని చెప్పారు. బస్‌చార్జి రానుపోను పెద్దలకు ఒక్కొక్కరికీ ₹5 వేలు, పిల్లలకు ₹4వేలు ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. సర్వీస్ నంబర్ 75559 (website: no.www.tgsrtcbus.in), మరిన్ని వివరాలకు బస్‌స్టేషన్ సెల్ నంబర్ 7382850971, రిజర్వేషన్ కౌంటర్ సెల్ నంబర్‌లో (99489415 41) సంప్రదించాలని సూచించారు.

ప్రశాంతంగా నాస్ పరీక్షలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 4: రాష్ట్రీయ సర్వేక్షన్ ఫరఖ్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించిన నాస్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. 89 పాఠశాలల్లో 3, 6, 9వ తరగతికి సంబంధించిన విద్యార్థులకు సర్వే నిర్వహించారు. సర్వేలో మొత్తం 89 మంది విద్యార్థులు, 302మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని డీఈవో కే రాము తెలిపారు. ఇక్కడ డీసీఈబీ సెక్రటరీ మురళీమోహనచారి, జిల్లా సెక్టోరల్ అధికారులు సత్యనారాయణ, రాజేశ్, ఏపీవో వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

క్రమంతప్పకుండా కళాశాలకు పంపించాలి

సారంగాపూర్, డిసెంబర్ 4: విద్యార్థులను క్రమంతప్పకుండా ప్రతిరోజూ కళాశాలకు పంపించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన సమావేశమై, పలు సూచనలు చేశారు. వచ్చే 90రోజుల పాటు విద్యార్థులను తప్పనిసరిగా రోజు కళాశాలకు పంపించాలన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వకూడదని, వారి విద్యపై శ్రద్ధ తీసుకుని గమనించాలని సూచించారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

ఆర్డీవో శ్రీనివాస్‌కు రైతుల వినతి

ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 4: ₹2లక్షల పైబడి రుణం తీసుకున్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రైతులు కోరారు. బుధవారం ఆర్డీవో శ్రీనివాస్, ఏవో దీపికకు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. వెల్లుల్లలో ₹2లక్షల పైబడి రుణాలు తీసుకున్న రైతులు 40 శాతం ఉన్నారని, ఇందులో ఎవరికీ రుణమాఫీ జరగలేదని తెలిపారు. కొందరికి రేషన్‌కార్డులు కూడా ఉన్నాయని, రేషన్‌కార్డు లేని వారి కుటుంబ నిర్ధారణ సర్వే సైతం జరిగిందని పేర్కొన్నారు. కానీ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ జాబితాలో ఎవరీ పేర్లు లేవని వాపోయారు. తమ అర్హత మేరకే బ్యాంకు అధికారులు ₹2లక్షల పైబడి రుణాలు ఇచ్చారని, కానీ రుణమాఫీ మాత్రం జరగలేదన్నారు. ఓ వైపు ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని పేర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ₹2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు మారు మురళీధర్‌రెడ్డి, నాగలపెల్లి చిన్నగంగారెడ్డి, ఏలేటి రాజేశ్, టీ రాజేందర్ రెడ్డి, గాండ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ పాటించాలి

ధర్మపురి, డిసెంబర్4: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో సీతాలక్ష్మి సూచించారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఇక్కడ సీఆర్పీలు సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ బీ సత్యప్రకాశ్
- మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ

పెగడపల్లి: ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రకాశ్

పెగడపల్లి, డిసెంబర్ 4: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ బీ సత్యప్రకాశ్ సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంట గది, పరిసరాలు, తరగతి గదులను పరిశీలించి, మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఐతుపల్లిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఇక్కడ ఆర్డీవో మధుసూదన్, డీఈవో రాము, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో సులోచన, ఆర్ఐ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, జీపీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సీసీ రవికుమార్, తదితరులు ఉన్నారు.

క్రీడాపోటీలపై సమీక్ష

సారంగాపూర్, డిసెంబర్ 4: సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలపై బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. 6, 7 తేదీల్లో గ్రామస్థాయి, 10, 11, 12 తేదీల్లో మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 6లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం నంబర్‌లో (9866 991606) సంప్రదించాలన్నారు. ఇక్కడ ప్రత్యేకాధికారి దేవప్రసాద్, ఎంపీడీవో లచ్చాలు, తహసీల్దార్ ముతాజొద్దీన్, ఎంఈవో నాగభూషణం, ఎస్ఐ కుమారస్వామి, పీడీలు, పీఈటీలు, సీఆర్పీలు ఉన్నారు.

6న ఆరట్టు ఉత్సవం

రాయికల్, డిసెంబర్4: రాయికల్ అయ్యప్ప ఆలయంలో ఈ నెల 6న అయ్యప్ప ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకుడు మునుగోటి సత్యనారాయణశర్మ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయ్యప్ప ఆలయం నుంచి పెద్ద చెరువు వరకు స్వామివారి శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. అనంతరం చక్రస్నానం, ప్రత్యేక పూజలు ఉంటాయని చెప్పారు. స్వాములు, భక్తులు ఉదయం 8గంటలకు ఆలయానికి చేరుకోవాలని సూచించారు.

సైబర్ మోసాలపై అవగాహన తప్పనిసరి

గొల్లపల్లి, డిసెంబర్ 4: సైబర్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగహన కలిగిఉండాలని ఎస్ఐ సతీశ్ సూచించారు. ఎస్సీ అశోక్ కుమార్ అదేశాల మేరకు బుధవారం చిల్వాకోడూర్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ కళాబృందాలతో ట్రాఫిక్ నియమాలు, గంజాయితో కలిగే అనర్థాలు, సైబర్ మోసాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, డిసెంబర్ 4: మెట్‌పల్లి పట్టణ శివభక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి చిలివేరి వేణుగోపాల్ దంపతులు రూ.51వేల విరాళాన్ని బుధవారం వారి స్వగృహంలో పద్మశాలీ పట్టణాధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాంకు అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘ ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్, కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేశ్, కార్యవర్గ సభ్యులు గురుడు హనుమాండ్లు, పిన్నంశెట్టి గంగాధర్, ఆడెపు రమణ, సంఘం సభ్యులు ఉన్నారు.

ఆరట్టు ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, డిసెంబర్ 4: పట్టణంలోని ఆయ్యప్ప, జ్ఞాన సరస్వతి మాత ఆలయంలో ఆరట్టు, సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాల కరపత్రాన్ని బుధవారం అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఇక్కడ ఆలయ అర్చకులు రాముశర్మ, కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తోట రాజు, కాసు క్రాంతి, నిమిషకవి నాగరాజు, మరిపెల్లి రవిగౌడ్, పడాల గణేశ్, నరేందర్, జనార్దన్ ఉన్నారు.

కార్యవర్గం ఏర్పాటు

కొడిమ్యాల, డిసెంబర్ 4: మండల కేంద్రంలో బుధవారం ఎస్సీ వర్గీకరణ సాధన జేఏసీ మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడిగా సురుగు శ్రీను (జగన్), అధ్యక్షుడిగా పర్లపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా దుమాల నర్సయ్య, దొమకొండ నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా సురుగు శ్రీనివాస్, నేరెళ్ల మహేశ్, పర్లపల్లి ప్రభుదాస్, అనందం, ప్రచార కార్యదర్శిగా ఎలగుర్తి రవి, కొత్తూరి స్వామి, సహాయ కార్యదర్శిగా రోడ్డ శరత్, ఈదురి మహేశ్, జాలిగపు శేఖర్, రమేశ్, కోశాధికారిగా లక్ష్మణ్, చిట్వాల స్వామి, కార్యదర్శిగా దుబ్బాక నారాయణ, కట్ల చిరంజీవి, లింగాల అజయ్, పెంట రాజయ్య, మ్యాక తిరుపతి, డీ అరుణ్‌ను ఎన్నుకున్నారు.

కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 4: సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గౌతంరెడ్డి బుధవారం సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్కాలర్‌షిప్ గురించి, జీవో ఎంఎస్ నంబర్ 6పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ నెల 31లోగా స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్‌కుమార్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సునీత, ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, డీఐఈవో నారాయణ, తదితరులు ఉన్నారు.

క్రీడాకారిణికి సన్మానం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 4: ఇటీవల వరంగల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ చూపి, త్వరలో ఢిల్లిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన వొరుగొండ హేమహాసిని ఎంపికైంది. ఈ క్రమంలో బుధవారం సదరు క్రీడాకారిణిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సన్మానించి, అభినందించారు. ఇక్కడ కౌన్సిలర్లు శ్రీలత, రామ్మోహన్‌రావు, రాజేశ్ ఉన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

కోరుట్ల రూరల్, డిసెంబర్4: ఐలాపూర్, చిన్నమెట్‌పల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఎంపీడీవో ఒడెల రామకృష్ణ బుధవారం పరిశీలించారు. జీపీ ఎన్నికల నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గల పోలింగ్ బూత్‌ల్లోని విద్యుత్, నీటి సౌకర్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

సారంగాపూర్, డిసెంబర్ 4: గ్రామ పంచాయతీ న్నికల నిర్వహణలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పాఠశాలను సందర్శించి, తరగతి గదుల వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంఈవో కిశోర్, ఎంపీవో శశికుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన అత్తినేని సుమలత గారి తరుపున యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన అత్తినేని సుమలత గారు ఇంటి నం. 6-2-51/7, హనుమాన్‌వాడ, జగిత్యాల పట్టణం మరియు జగిత్యాల పై పార్టిషన్ మరియు సపరేట్ పొసెషన్ కొరకు గౌరవనీయ మొదటి జూనియర్ సివిల్ జడ్జి జగిత్యాల గారి కోర్టు నందు సివిల్ కేసు O.S.No. 26 of 2024 దాఖలు చేసియున్నారు. సదరు కేసు నందు I.A.No. 15 of 2024ద్వారా ఇంజక్షన్ ఆర్డర్‌ను కలిగియున్నారు. కావున యావత్తు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న ఇంటికి సంబంధించి ఎవరైన అక్రమ క్రయ విక్రయాలు, అక్రమ చొరబాటు, అక్రమ రికార్డు బదిలి చేయు ప్రయత్నించిన అట్టివారిపై చట్టరిత్య క్రిమినల్ మరియు సివిల్ కేసులు ద్వారా చర్య తీసుకొనబడును మరియు సదరు చర్యలు, కానీ లావాదేవీలు కానీ చెల్లవు. **షెడ్యూల్ ఆస్తి:** పైన తెలిపిన నోటీసు ఇంటి నం. 6-2-51/7, విస్తీర్ణం, 280.24Sq. Yards, హనుమాన్ వాడ, జగిత్యాల పట్టణం మరియు జిల్లాకి సంబంధించి సరిహద్దులు: ఉత్తరం: కొల్లూరి లక్ష్మీరాజం